తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

28 సెప్టెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 108

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## పర్యాటక ప్రాంతాలుగా
# చారిత్రక భవనాలు

- హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ
- పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ ఒప్పందం
- గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయి
- మూసీ ప్రక్షాళన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్న సీఎం రేవంత్

హైదరాబాద్,

మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో -మిగతా 2 లో



## పేదల కన్నీళ్లతో ఆడుకుంటే
# పతనం తప్పదు

- పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలి
- హైడ్రా పేరుతో సామాన్యులకు ఇక్కట్లు
- బాధితులకు అండగా నిలిచిన ఎంపి ఈటెల

హైదరాబాద్,

హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ డ్రామాలు ఆడుతోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు చేశారు. పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. ఏళ్లుగా ఉంటున్న వారిని ఎలా ఖాళీ చేయిస్తారని ప్రశ్నించారు. ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఆర్థిక మంత్రిగా చెబుతున్నాను... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. అప్పుల ఊబిలో రాష్ట్రం కురుకుపోయిందని -మిగతా 2 లో

# మాది నిర్మాణం మిది విధ్వంసం



- డబుల్ ఇళ్ల నిర్మాణమే ఇందుకు సాక్ష్యం
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకుపోతోంది. -మిగతా 2 లో



## ఔటర్‌ను రూ.7,380 కోట్లకు
# అమ్ముకున్నారు

- హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా
- పదేళ్లపాటు వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయి
- మూసీ నిర్వాసితులకు అన్యాయం మాట అబద్ధం
- పాతబస్తీ మెట్రోను అడ్డుకునే కుట్రలు
- బీఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

హైదరాబాద్,

కాంగ్రెస్ పార్టీ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,380 కోట్లకు అమ్ముకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. భారాస హయాంలో హైదరాబాద్‌పై పెట్టిన ఖర్చు వివరాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ ప్రజల -మిగతా 2 లో

## పొంగులేటి పై ఈడీ
# మెరుపు దాడులు

- ఏకకాలంలో 16 బృందాలు రంగంలోకి
- వందల కోట్ల ఆస్తుల గుర్తింపు
- కీలక పత్రాలు స్వాధీనం
- ఈడి సోదాలతో తెలంగాణ వ్యాప్తంగా చర్చ
- ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలతో సోదాలు



హైదరాబాద్,

తెలంగాణ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం -మిగతా 2 లో



## నేడు నగరానికి రాష్ట్రపతి

ముర్ము రాక సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒకరోజు పర్యటనకు శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఇక్కడ నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. దీంతో ఆమె పర్యటన సందర్భంగా పలుచోట్ల ఆంక్షలు విధించారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, -మిగతా 2 లో



## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- అన్ని హామీలను ఎగవేస్తున్న సీఎం
- సిద్దిపేట రైతు ధర్నాలో హరీష్ రావు

సిద్దిపేట,

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డెడ్‌లైన్ విధించారు. దసరా -మిగతా 2 లో

# జగన్‌ను ఏ బీజేపీ నేతా అడ్డుకోలేదు



- డిక్లరేషన్‌కు భయపడే తిరుమలకు వెళ్లలేదు
- డిక్లరేషన్ సంగతి తెలిసీ రాజకీయం చేయడం తగదు
- పొంగులేటి నివాసంలో ఇడి సోదాలకు బీజేపీకి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో మెదక్ బీజేపీ ఎంపి రఘునందన్ రావు

ఖమ్మం,

తిరుమలకు తాను వెళ్తానంటే బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. వైసీపీ అధినేతను బీజేపీ నేతలు ఎవ్వరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే జగన్ తమ పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు జగన్ చేసిన వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. ఖమ్మం పర్యటన -మిగతా 2 లో



## డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ

- నగదు, బంగారంతో పరార్
- బెంగాల్లో పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,

తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. ప్రభుత్వంలో టాప్ 2 ప్లేస్‌లో ఉన్న భట్టి ఇంట్లోనే దొంగలు పడటం ఇప్పుడు సంచలనంగా మారింది. ఆయన ఇంట్లోంచి భారీగా నగదు, -మిగతా 2 లో

## మాది నిర్మాణం మిది విధ్వంసం

(మొదటి తరువాయి)

ప్పటికే కొన్ని వందల నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అనేక మందికి నోటీసులు కూడా ఇచ్చారు. తాజాగా మూసి పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కన్నేసింది. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. అయితే హైడ్రా కూల్చివేతలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. హైడ్రా టార్గెగా మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్షం ఇదే అంటూ పేర్కొన్నారు. మేము నిర్మిస్తే – మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి – లక్షల కూల్చివేతలు మీవి. మూసి నది సాక్షిగా ఇదిగిదిగో మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్షం ఇదే. కట్టలేదన్నారు – ప్రజలను మభ్యపెట్టాం అన్నారు – మరి లక్ష ఇండ్లు రాత్రికి రాత్రికి ఎక్కడ నుంచి పుట్టుకొచ్చాయి చిట్టి.. మీ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన డబుల్ లెక్కలు చూసి మతిపోతుందా.. కేసీఆర్ నిజం, అయన హామీలు నిజం ఆయన మాట నిజం అని తెలిసి మింగుడుపడటం లేదా. మీ జూటా మాటలు, మీ కుట్రలకు, మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఇవ్వాళా కేసీఆర్ నిర్మాణాలే దిక్కయ్యాయి. కేసీఆర్ లక్ష డబుల్ నిర్మాణాలు నిజం – కేటాయింపులు నిజం. మీ నాలుకలు తాటి మట్టాలు కాకుంటే ఇంకోసారి అబద్దాలు మాట్లాడకండి‘ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పొంగులేటి పై ఈడీ మెరుపు దాడులు

(మొదటి తరువాయి)

ఏకకాలంలో 15 చోట్ల తనిఖీలు చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. హిమాయత్ సాగర్‌లో గల ఫామ్ హౌస్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూతురు, బంధువుల ఇళ్లలో రైడ్స్ కొనసాగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాస రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఇన్ ఫ్రా కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. కంపెనీ ఎండీ, డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో 15 బృందాలు తనిఖీలు చేపట్టింది. ఖమ్మంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇంటిలో రైడ్స్ కొనసాగుతున్నాయి. ఢిల్లీ జోనల్ అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసింది. నారాయణ పేట– కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనికి సంబంధం లేదని తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కూడా పొంగులేటి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరుగుతున్న రైడ్స్ దానికి కొనసాగింపు అని తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి చిన్న వయస్సులోనే బిలియనీర్‌గా మారారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ వ్యవహారాలను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. హర్ష రెడ్డి పేరుతో రూ.1300 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇది చర్చానీయాంశం అవుతుంది. ఆ క్రమంలో వరసగా ఈడీ రైడ్స్ జరగడం చర్చకు దారితీస్తోంది.

## నేడు నగరానికి రాష్ట్రపతి

(మొదటి తరువాయి)

ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాళ్లను పరిశీలించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ఎ÷–లాజా, టివోలి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు.మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం 28న నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, నల్సార్ ఛాన్సలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహులు విచ్చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ వీసీ క్రిష్ణదేవరావ్ మీడియాకు వెల్లడించారు.

## డిప్యూటి సీఎం భట్టి ఇంట్లో చోరీ

(మొదటి తరువాయి)

బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఈ దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం గాలించగా.. వారంతా పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు బీహార్‌కు చెందిన రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్‌గా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. బెంగాల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంతో.. వారిని అదుపులోకి తీసుకునేందుకు బంజారాహిల్స్ పోలీసులు బెంగాల్‌కు వెళ్లారు. ఇటీవల టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఇంట్లోనూ చోరీ జరిగింది. ఇంట్లో పని చేసే వ్యక్తే ఈ చోరీకి పాల్పడ్డాడు. ఏకంగా రూ. 10 లక్షలు ఎత్తుకెళ్లాడు. మోహన్ బాబు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ దొంగను పట్టుకున్నారు. తిరుపతిలో నిందితుడిని గుర్తించిన పోలీసులు.. అతను దోచుకున్న సొమ్మును రికవరీ చేశారు. ఇప్పుడు భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరగడం సంచలనంగా మారింది. నమ్మి తీసుకొచ్చి.. ఇంట్లో పని కల్పించి.. ఆశ్రయమిస్తే కొందరు కేటుగాళ్లు ఇలా విశ్వాస ఘాతుకానికి పాల్పడుతున్నారు. అన్నం పెట్టిన ఇంటికే కన్నం పెడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖుల ఇళ్లలోనే ఇలా జరిగితే.. సామాన్యుల ఇళ్ల పరిస్థితి ఏంటోనని ఆందోళన చెందుతున్నారు. కొత్త వారిని పనిలో పెట్టుకోవాలంటేనే జంకుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. పని పేరుతో ఇళ్లలో చేరిపోయి.. దోపిడీలకు పాల్పడిన ఘటనలు నగరంలో చాలా వెలుగుచూశాయి.

# పర్యాటక ప్రాంతాలుగా చారిత్రక భవనాలు

(మొదటి తరువాయి)

సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించు కోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు. నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్ధరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకుని వచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పేదల కన్నీళ్లతో ఆడుకుంటే పతనం తప్పదు

(మొదటి తరువాయి)

అన్నారు. పేదల కన్నీళ్లతో ఆడుకుంటే రేవంత్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు. హైడ్రాను నియమించిన రోజే ఇది డ్రామా అని చెప్పానని అన్నారు. హైడ్రా అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు చుట్టూ ఉంది.. ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పేదల ఇళ్లను కూల్చవద్దని ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ మూసీ పరిసర ప్రాంతాల్లో ఈటల రాజేందర్ శుక్రవారం పర్యటించి బాధితులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... పేదలపై కనికరం లేకుండా రేవంత్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. జొన్నల బండ వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిని కూడా కూల్చేందుకు రేవంత్ ప్రభుత్వం పనులు చేస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. మూసీని సుందరీకరణ చేస్తే తమకు ఇబ్బంది లేదు... కానీ ఎన్నడో భూమి కొన్న వారు ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్నారని తెలిపారు. లక్షలు పెట్టి కొన్న ఇళ్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామనడ భావ్యంకాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ప్రాంతాల్లోకి ఏనాడూ మూసీ నుంచి వరద నీరు రాలేదని తెలిపారు. హైడ్రా పేరుతో రేవంత్ ప్రభుత్వం బస్తీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మినందుకు ప్రజలకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఖబడ్దార్ రేవంత్.. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంపై నివేదిక ఇస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చట్టాలు, జడ్జీల మీద నమ్మకం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణ రేవంత్ జాగిర్ కాదని... ప్రజలు ఓట్లు వేస్తే సీఎం అయ్యారన్న విషయం గుర్తుపెట్టుకుని మసలుకోవాలని ఈటల సూచించారు. ప్రజల మీద దౌర్జన్యం చేయడం సరికాదని అన్నారు. అవసరమైతే లక్షలాది మందితో రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హైడ్రా విషయంలో హైకోర్టుకు వెళ్తామని.. తాము చూస్తూ కూర్చోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు

# ఔటర్‌ను రూ.7,380 కోట్లకు అమ్ముకున్నారు

(మొదటి తరువాయి)

దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయన్నారు. పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణాన్ని అడ్డుకున్నారని విమర్శించారు. ’మూసీ’ నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్న ప్రతిపక్షం ఆరోపణలను మంత్రి ఖండించారు. మూసీ బఫర్ జోన్, ఎఫ్టీఎల్‌ను ఎక్కడ ముట్టుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మూసీ ప్రజలకు 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయం మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అధికారంలో ఉంటే ఒకలా.. అధికారం కోల్పోతే మరోలా తాము మాట్లాడమని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. మూసీ రివర్ బెడ్ నివాసాల సర్వే జరుగుతుందని.. అక్రమ కట్టడాలు అయినా.. ఇళ్లను కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకు అమ్ముకుంది గత బీఆర్ఎస్ పార్టీ కాదా! అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కృష్ణా, గోదావరి నీళ్లు ఒక్క టీఎంసీ అయినా తెచ్చారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో చేసింది ఏంటి అంటే శూన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను డిస్టర్బ్ చేయలేదని అన్నారు. గతంలో హైదరాబాద్‌లో భారీ వర్షాలు వస్తే రూ. 10వేలు బీఆర్ఎస్ కార్యకర్తలు పంచుకొని చేతులు దులుపుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ప్రజలపై మాజీ మంత్రి కేటీఆర్‌కు ప్రేమ ఉంటే నన్ను కలిసి మీ అభిప్రాయం పంచుకోండి. రాబోయే రోజుల్లో రూ. 5500 కోట్లతో మూసీకి గోదావరి నీరు తెచ్చే ఆలోచన చేస్తున్నాం. ఒళ్లు, నాలుక దగ్గర పెట్టుకుని వాస్తవ విమర్శ చేయాలి..లేదంటే పర్యవసానం తప్పదు! బీజేపీ – బీఆర్ఎస్ పార్టీలు తాన అంటే తందాన అని అంటుఅన్నాయి. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. హైదరాబాద్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బీజేపీ – బీఆర్ఎస్ పార్టీల నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు‘ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

లోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి.. లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరులో రైతులు నిర్వహించిన ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్. కానీ కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు. కేసీఆర్ రాకముందు కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంటు ఇచ్చిండు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా కడుపునిండా రైతులకు కరెంటు ఇచ్చిండు. కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. కేసీఆర్ 24 గంటలు కరెంట్ అందించాడు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఏదో మీటింగ్‌లో అంటున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఎట్లా వచ్చింది ఇప్పుడు ఎందుకు వస్తలేదని కరెంట్ అధికారులను ఆమె అడిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది? కరోనా లేదు అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడం లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఉండగా నాట్లు పడే వరకు రైతుల ఫోన్లలో టింగు టింగ్ అని రైతుబంధు పడేది. ఇప్పుడు నాట్లు అయి, కలుపై, పంటకు మందు కొట్టుడు కూడా అయిపోయింది.

## జగన్‌ను ఏ బీజేపీ నేతా అడ్డుకోలేదు

(మొదటి తరువాయి)

సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ... ’డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే తిరుమలకు జగన్ వెళ్లలేదు. బీజేపీ నేతలు ఆయణ్ని అడ్డుకోవడానికి చూశారనేది పచ్చి అబద్ధం. డిక్లరేషన్‌పై సంతకం పెట్టలేకే బీజేపీపై ఆయన బురదజల్లుతున్నారు. అన్యమతస్తులు దేవాలయాల్లోకి వెళితే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలని రాజ్యాంగంలో ఉంది. మసీదులోకి వెళ్తే టోపీ, కర్చీఫ్ పెట్టుకుంటున్నారు. అలాగే హిందూ ఆలయాలకు వస్తే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలి. 5సార్లు తిరుమలకు వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించినట్లు స్వయంగా జగనే చెప్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు తిరుమలకు వైసీపీ అధినేత వెళ్లారు. ఆయన తిరుమలకు రావడంలో ఎలాంటి తప్పూ లేదు. అయితే ఆలయ నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. దానిపై సంతకం పెట్టాలనే హిందూ సమాజం ఆయణ్ని అడిగింది. ఇది ఫ్యాన్ పార్టీ అధినేతకే కాదు.. అందరికీ వర్తిస్తుంది. ప్రతి రోజూ వేల మంది దళితులు తిరుమలకు వెళ్తున్నారు. ఇప్పటివరకూ తిరుమల వద్ద కులం పంచాయితీ లేదు. కానీ ప్రస్తుతం జగన్ ఆ ప్రస్తావన తెస్తున్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెడితే పాస్టర్లతోనో లేక విదేశాల నుంచి వచ్చే ఫండ్స్‌కు ఇబ్బంది వస్తుందనో ఏమో ఆయన సంతకం పెట్టలేక తిరుమల పర్యటనపై వెనక్కి తగ్గారని మండిపడ్డారు. అన్యమతస్తులు పవిత్ర తిరుమల ఆలయానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే. కేవలం ఇక్కడే కాదు.. చాలా హిందూ ఆలయాల్లో ఈ విధానం ఉంది. దేశంలో చాలా ఆలయాల్లో డిక్లరేషన్ నిబంధన ఉంది. మీరు ఏపీ సీఎంగా ఉన్నప్పుడు కూడా ఈ విధానం ఉంది. బీజేపీనో, రఘునందన్ రావో దీన్ని తీసుకురాలేదు. శ్రీవారి లడ్డూ తయారీకి టెండర్లు ఏ విధంగా పిలుస్తారో.. అలాగే అన్యమతస్తులు తిరుమలకు వస్తే డిక్లరేషన్ ఇవ్వాలి.

తరంగాలు Tharangalu Daily News Paper

# మహనీయుల జీవితాల నుంచి విలువలను యువత నేర్చుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మహనీయుల జీవితాల నుంచి వారు పాటించిన విలువలను యువత నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,అదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ,డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి,చిత్ర పటానికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,సమాజంలో ఆశించిన మార్పు కోసం,ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చి కూడా గొప్ప ఆలోచనతో కొండా లక్ష్మణ్ బాపూజీ పని చేశారని అన్నారు.సమాజంలో ఆశించిన మార్పు తీసుకుని రావాలంటే గట్టి ఆలోచన,మంచి మనసు కావాలని అన్నారు.ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకల నిర్వహణ ద్వారా యువకులు వారి జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని అన్నారు. మనం ఆశించిన మార్పు కోసం ఎన్ని కష్టాలు వచ్చినా దృఢంగా ఉండి సాధించాలని చేసి చూపించిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని,తన జీవితంలో క్విట్ ఇండియా పోరాటం,హైదరాబాద్ పోరాటం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని,ఇది ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు.40 సంవత్సరాల పాటు ఎన్ని కష్టాలు వచ్చినా పోరాటాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ విడిచి పెట్టలేదని,జీవితం నుంచి నేటి యువత ఓపికను నేర్చుకోవాలని అన్నారు.జీవితంలో విజయం మనకు ఒక రోజు,రెండు రోజుల్లో రాదని,ఓపికతో కష్టపడి సాధించిన ఫలితాలే శాశ్వతంగా నిలిచిపోతాయని కలెక్టర్ తెలిపారు. మహనీయులు అందించిన విలువలు ప్రతి రోజు స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ,ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వంటి వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని,తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం చిత్తశుద్ధితో పోరాటం సాగించారని,ఆ లక్షణాన్ని మనమంతా నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం తన ఇంటిని,ఆస్తులను ధారాదత్తం చేశారని,ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్దన్, బండారు శ్రీను,బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి,ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీను,రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ,పిల్లల మర్రి కొండలరావు,జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం,జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీను,యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు టి.సంపత్ కుమార్,చందా వీరభద్రం, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇందుమూరి సంధ్యారాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లులేని పేదలందరికి వెంటనే ఇండ్లను మంజూరు చేయాలి

**-సిర్పంగి స్వామి**
**సిపిఎం మండల కార్యదర్శి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
ఇండ్లు లేనిపేదలందరికి ఇండ్లను వెంటనే మంజూరు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినహామీని నిలబెట్టుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్,చేశారు.శుక్రవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు లేని పేదలందరికి ఇండ్లను మంజూరు చేస్తామని హామీని ఇచ్చారని అదేవిధంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీలునిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కాలంగా నూతన పెన్షన్లు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు నేటికి ఇవ్వడం లేదని వెంటనే అర్హులైన వారందరికీ నూతన పెన్షను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిట్టలఅంజయ్య,సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి బూడిదమణెమ్మ, సైదులు, బోగారం అండాలు, పుల్లకొల్లపుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉద్యమకారులు ఫోరం జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి హర్ష ద్వానాల మధ్య వేడుకలు జరిపారు.అనంతరం అలాగే ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో బలిదానాలతోటి రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకుఉద్యమకారులకు గుర్తింపు లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారుల ఆశలు చిగురుస్తున్నాయని వెంటనే ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్లమల్లమ్మ,సీనియర్ నాయకులు శీలం స్వామి,మల్లం వెంకటేశం,బత్తిని రవి,రమేష్,గంధమల్ల బాలయ్య,మంటి లింగయ్య,కదిరేని స్వామి,సురుపంగా గణేష్,కీర్తి కలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాం సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం టి ఎన్ జి ఓస్ పంక్షన్ హాల్ లో ఇటీవల శాసన మండలికి ఎన్నికైన తరువాత ఖమ్మం మొట్టమొదటిసారిగా వస్తున్న యుత ప్రొ. కోదండరామ్ కి అమీర్ అలీఖాన్ కి ఖమ్మం ప్రజాస్వామిక అల్ప సంఖ్యాక ప్రంట్ ఆద్వర్యం లో సన్మాన కార్యక్రమం జరగనుంది.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాదారు.ఈ సన్మాన కార్యక్రమానికి,రాష్ట్ర మైనారిటీ నాయకులు సయ్యద్ సలీం,అంబటి శ్రీనివాస్ హాజరవుతారు. సన్మాన కార్యక్రమం,సభ తర్వాత జిల్లా నలుమూలలనుండి మైనార్టీ సోదరులు అధిక సంఖ్య లో కేంద్రం తెచ్చిన వక్ఫ్ ఆస్తులను పంచే విదంగా కొత్త చట్టాలను ముస్లిం హక్కుల రాజ్యాంగ బద్దంగా సంక్రమించిన హక్కులను కాలరాసే విదంగా కుట్ర జరుగుతుంది. మనం కేంద్రప్రభుత్వ చర్యలను నిరసించేందుకు సమాయత్తం కావాలనే తలంపుతో కొన్ని నిర్మాణాలను చేయవలసి ఉన్నది ఈ సందర్భంగా నాయకులు అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా నుండి ప్రజాస్వామిక అల్ప సంఖ్యాక వర్గాలనుండి ఫ్రంట్ ఏర్పాటు చేసిన ఈ సన్మాన సదస్సును జయప్రదం గావించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ విలేకరుల సమావేశంలో నిర్వాహకులు సయ్యద్ అజీమ్,ఎస్ కె.ఖాజామియా,ఎం డీ. నసీ అహ్మద్ ఖాన్,ఎస్ డీ. ఉమర్,అలీబాబా,ఎస్ కె. మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

**-13 మంది ప్రయాణికులకు గాయాలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పెనుబల్లి , ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పెనుబల్లి మండలం సీతారామపురం గ్రామం వద్ద ఉల్లిపాయ లోడుతో వెళుతున్న లారీని హైదరాబాదు నుండి ఏలూరు కి వెళుతున్న కె వి ఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు లారీని వెనక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. బస్సులోని 13 మంది ప్రయాణికులు ఉన్నారు. 10మందికి గాయాలవగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న ఓ చిన్నారి సురక్షితంగా ఉంది. బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. విఎం బంజర్ పోలీసులు ప్రమాద స్థలికి చేరుకుని క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ట్రావెలర్ బస్సు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించాలి

**-జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ**





**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యానిభ్యసించే విద్యార్థుల యొక్క సృజనాత్మకతను పెంపొందింపచేసి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా అకాడమిక్ మానేటరింగ్ అధికారి సృజన్ తేజ అన్నారు. శుక్రవారం మండలంలోని గుబ్బేటి తండా, డి సి తండా, నీలగిరి స్వామి తండా పాఠశాలలను ఆయన మండల ఎద్యుకేషన్ అధికారి మామునూరు శ్రీధర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా అకాడమిక్ అధికారి సృజన్ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పెంపొందించే విధంగా రూపొందించిన ప్రభుత్వ ఆదేశాలను ఉపాధ్యాయులు పాటిస్తూ విద్య బోధన చేయాలన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ , బేస్ లైన్ టెస్ట్, సీసీఈ, మార్కులను పరిశీలించారు ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని రాబట్టే విధంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యాబోధన చేయాలని సూచించారు. నాస్ మాక్ టెస్ట్ ఈనెల 30వ తేదీన 3, 6 తరగతి లకు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్ బ్రిడ్జి చాప్ట పనులు ప్రారంభం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణలో వరదల కారణంగా ఖమ్మం ప్రకాష్ నగర్ బ్రిడ్జి ఒక్క ఫీట్ చాప్ట తొలగిన విషయం తెలిసిందే.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారంగా కింద నుండి చాప్ట పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని మంత్రి ఇటీవల పర్యటించి సందర్భంగా సంబంధిత అధికారులకు తెలియజేశారు.దాన్ని దృష్టిలో ఉంచుకొని శుక్రవారం చాప్టర్ పనులను ఆర్ అండ్ బి అధికారులు ప్రారంభించారు.

## గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
గ్రామాభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూయించి సహకరించాలని మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం కోరారు. శుక్రవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడానికి, అదేవిధంగా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి,వీధి దీపాల ఏర్పాటుకు శాసనసభ్యులు ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. గ్రామంలో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని,గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీనీ అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బరిశెట్టి వెంకటేశం, జక్కుల రోశయ్య, జక్కుల ఎల్లయ్య, రవీందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,కొత్త జంగయ్య, జక్కుల శ్రీను, జక్కుల కృష్ణ,జక్కుల నవీన్, ఏలం జనార్ధన్, దుర్గం రాజు,జక్కుల ప్రభాకర్, జక్కుల కొమురయ్య, దిలీప్ రెడ్డి,కాడిగళ్ల శంకరయ్య,బరిసెట్టి నరసింహ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# అభియాన్ పోషణ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**
కల్లూరు మార్కెట్ యార్డ్ - కల్లూరు ప్రాజెక్ట్ - చంద్రుపట్ల, కల్లూరు ప్రాజెక్ట్ - పేరువంచ, కల్లూరు ప్రాజెక్ట్ - చిన్న కోరుకొండ, కల్లూరు ప్రాజెక్ట్ - కల్లూరు, కల్లూరు మండలం సిడిపిఓ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు పోషకాహార లోపాలు ను తగ్గించుట గురించి శిశు మరణాలు రేటు తగ్గించుట, గర్భిణీ మహిళలు,శిశువు బరువు సరైన విదంగా వుండే ఆహార నియమాలు గురించి కల్లూరు మండలం అంగన్వాడీ టీచర్స్ కు అవగాహనా కార్యక్రమం లో సంబంధిత అధికారులు తో కలిసి పాల్గొని పలు ఆరోగ్య సూచనలు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచించారు.అనంతరం కల్లూరు సీడీపీఓ ఆధ్వర్యంలో కల్లూరు మండలం నుండి 25 మందికి శ్రీమంతం, అక్షరబ్యాసం 20 మందికి మరియు 6 మందికి అన్నప్రాసన కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఒడి తరువాత చిన్నారులు వెళ్ళేది అంగన్వాడీ బడికి మాత్రమే.. అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పని తీరు చాలా గొప్పది... గర్భిణీ మహిళ లు చిన్నారులు పౌష్టిక ఆహారం పర్యవేక్షణ చాలా అవసరం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ,సహకారాలు అందిస్తుంది అని తెలిపిన ఎమ్మెల్యే గర్భిణీ మహిళలను, చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు సీడీపీఓ జ్యోతి, ఎమ్మార్వో, ఎండిఓ, ఎంపీడీవో,మెడికల్ ఆఫీసర్, ఏపిఎం, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్, ఏసీడీపీఓ,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,సూపర్ వైజర్,అంగన్వాడీ టీచర్స్,ఆయాలు,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్ర రావు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..



**తరంగాలు/పరకాల**
హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో వివిధ కారణాలతో మృతి చెందిన మోరే సాంబయ్య, ఎకు రాజమౌళి, బండి సదానందం గౌడ్ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లెర్లలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ చేనేత సహకార సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ , కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించామని తెలిపారు . క్విట్ ఇండియా పోరాటంలో ముందు నిలిచి పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులు , మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్రం కోసం తన నివాసాన్ని కూడా ఉద్యమం కోసం త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు అని వారు చేసిన సేవలను గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో చేనేత సంఘం ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , గుర్రం మల్లేష్ , చేనేత నాయకులు గుర్రం నారాయణ , ఏలే విశ్వనాథం , పొడుగు వెంకటేష్ , సాయిని పురుషోత్తం , రాపోలు వెంకటేష్ , ఏలూరి వెంకటేష్ , గుర్రం భిక్షపతి , సాయిని వెంకటేష్ , పొడుగు సత్యనారాయణ , ఏలూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు .

## వినాయక మండపం వద్ద అదనపు గదికి శంకుస్థాపన చేసిన పరిటాల రవి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామం ఎస్సీ కొత్త కాలనీలో వినాయకుని మండపం దగ్గర అదనపు గది కోసం కోసం దాతలు పరిటాల రవి శంకుస్థాపన చేయడం జరిగినది. వినాయక కమిటీ ఆధ్వర్యంలో పరిటాల రవికి సన్మానం చేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గడ్డం అశోక్, కూరెళ్ళ రమేష్, నార్కట్పల్లి సహదేవ్, నార్కట్పల్లి ఐలయ్య, కూరెళ్ళ స్వామి, నార్కట్పల్లి రవి, నార్కట్పల్లి నరసయ్య, నార్కట్పల్లి రవి, నార్కట్పల్లి ఉప్పలయ్య, నార్కట్పల్లి మచ్చగిరి, నార్కట్పల్లి యాదయ్య, తుమ్మలగూడెం యాదయ్య, జిట్టా నాగరాజు, నార్కట్పల్లి నవీన్, కూరెళ్ళ మణికుమార్, కూరెళ్ళ స్వామి, గడ్డం సురేష్, తుమ్మల గూడెం సాయికిరణ్, కూరెళ్ళ మచ్చగిరి, ఉప్పల పుల్లయ్య, కొంపెల్లి బిక్షమయ్య, ఎల్లంకి స్వామి, గడ్డం రవి, ఉప్పల మచ్చగిరి, ఎల్లంకి పాండు, గ్రామ ప్రజలు, ఎరుకల స్వామి, నెమ్మాని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అత్మకూరు(ఎం) మండల విద్యాధికారిగా కే మహాదేవ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కే మహాదేవ రెడ్డిని( ఏఫ్ఏసీ) మండల విద్యాధికారిగా నియమిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీచేయడం జరిగినది. శుక్రవారం రోజు మండల వనరుల కేంద్రం ఆత్మకూరు(ఎం)నందు మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగినది.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సరస్వతీ విద్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయంలో శుక్రవారం రోజు తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర్య సమరయోధులు , మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం చిరస్మరణీయం వారి జయంతి సందర్భంగా పాఠశాలలో ఘన నివాళులు అర్పించి వారి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తూ పేద విద్యార్తినికి నూతన వస్త్రాలు బహుకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య , వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, సుధాకర్, విష్ణు,యాసిన్, లలిత,సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, ఆదర్శ, శైలజ, కృష్ణవేణి, మాధవి, గంగా, లక్ష్మి, మమత ,అప్రజితలు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికల విధానాన్నికేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం**
**-సిపిఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా మల్లెల శ్రీశైలం**






**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు అని సిపిఎం ఆత్మకూరు(ఎం)మండల కార్యదర్శి వేముల బిక్షంఅన్నారు. ఆత్మకూరు(ఎం)మండలంలోని తుక్కాపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో ప్రవేశపెట్టడం ఫెడరల్ వ్యవస్థ స్పూర్తికి విరుద్ధమని అన్నారు.ఎన్నికల ముందుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతుకు రుణమాఫీ కొంతమందికి మాత్రమే రుణమాఫీ అయ్యింది. మిగిలిన రైతులందరికీ కూడా రుణమాఫీని వెంటనే చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. తుక్కాపురం పార్టీ నూతన కార్యదర్శిగా మల్లెల శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎరుకల పాపయ్య, జి ఎల్ ఎస్, అవనగంటి చంద్రయ్య, అభిలాష్ ఎరుకల లావణ్య తదితరులు

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

**-వారి జయంతి సందర్భంగా ఘన నివాళులు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శుక్రవారం రోజు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పండ్ల పంపిణీ చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర కోసం ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నోముల యాదగిరి,మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ , జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం ,పెంట శంకరయ్య ,వంగ శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, రచ్చ బిక్షపతి రచ్చ జ్ఞానేశ్వర్ ,గార్దస్ లింగయ్య,నల్ల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం**
కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమం బీసీ జాక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ జాక్ చైర్మన్ కొలిపాక వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర సమరయోధులు క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాల్గొన్నారని అన్నారు.న్యాయవాద వృత్తిని చేపట్టి తెలంగాణ స్వతంత్ర సమరంలో పోరాటం పాల్గొని తన యొక్క శక్త యుక్తులను ప్రదర్శించి,తెలంగాణ ఉద్యమాన్ని ఉన్నత స్థితిలో తీసుకొచ్చినాడని అన్నారు.తన యొక్క ఇంటిని తెలంగాణ ఆఫీసుకు జలదృశ్యంగా ఇచ్చినవాడని గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నరసయ్య,మామిడాల శ్రీనివాస్,ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి కంచెం వెంకన్న,పోకల శ్రీనివాస్,మేరు సంఘం నాయకులు రాయబారపు సురేందర్,చామకూర నరసయ్య,మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద గోపి,గండి శ్రీనివాస్,సామల లక్ష్మీనారాయణ,అంబటి నాగమల్లు,చారి గుబ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు

**-ట్యాంక్ బండ్ పై కొండా లక్ష్మణ్ బాపూజీ కాశ్య విగ్రహం ఏర్పాటు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఖమ్మం నగర బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగర పార్టీ అధ్యక్షుడు పగల నాగరాజు,పార్టీ ముఖ్య నాయకులు మహనీయుడికి నివాళులు అర్పించారు.నగర పార్టీ అధ్యక్షుడు పగల నాగరాజు, సీనియర్ పార్టీ నాయకులు ఆర్.జె.సి కృష్ణ ,బి రెడ్డి నాగచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో గతంలో కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని, సేవలు నిరంతరం గుర్తుండాలన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్ర భావితరాలకు తెలియజేసే లక్ష్యంతో వారి జయంతి వర్ధంతి వేడుకలను గత ప్రభుత్వంలో అధికారికంగా ఘనంగా నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు. మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. కన్న కల తీరకముందే తుదిశ్వాస విడిచారు. అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలచిన బాపూజీ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా తన సర్వస్వం ధారబోసారు. తన జీవిత కాలం అంతా ప్రజల కోసమే పరితపించారు. ఎన్నో ఏండ్లు జైలు జీవితం గడిపారు అని గుర్తు చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేకత చొరవతో లకారం ట్యాంక్ బండ్ పై వారి కాశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం కూడా హర్షనీయమని వారు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా రాష్ట్రంలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలకు కీలక భవనాలకు, వివిధ బిల్లింగ్ బ్లాక్ లకు వారి పేరును నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్పొరేటర్ దండా జ్యోతి అయ్యప్ప రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు సుబ్బారావు, పగడాల నరేందర్,లింగబోయిన సతీష్,లీగల్ సెల్ సుగుణ రావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, నగర ప్రచార కార్యదర్శి షకీన,నగర మైనార్టీ అధ్యక్షుడు శంషుద్దీన్, 21 వ డివిజన్ ఇన్ చార్జి షేక్ ఉస్మాన్,తోలుపునురి దానయ్య గౌడ్ ,అసిఫ్ మొహమ్మద్,కందాల వీరందర్ గౌడ్ తోడేటి లింగరాజు ,మోటే కుమార్,చిలుమూరి కోటి,వెంకట్ ,తిరుమల్ , బివిఎస్ఎన్.రెడ్డి,పెద్ద మల్లేశం , ఎస్.కె మదార్,కొచ్చర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి అనిల్ కుమార్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ మొదటి వార్డ్ కీ చెందిన చిరు వ్యాపారి నిదిగొండ శివ శేఖర్ అకస్మికంగా మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూల మాలా వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.5000/-లు మాజీ కౌన్సిలర్, జిల్లా గ్రంథాలయం మాజీ డైరెక్టర్, పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ వారి కుటుంబానికి అందజెశారు. భవిష్యత్ లో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి పత్తి రమేష్ అభినయ్ సందీప్ మణికంఠ రవి శ్రీను బాలు నరేష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి చెరువు శిఖం సర్వే "భూ" అక్రమ కట్టడాలపై అధికారుల దృష్టి





**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మందమర్రి చెరువు శిఖం పరిధిలో ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వేలను చేపట్టాయి. ఈ సర్వేలో చెరువు పరిధిలోని ప్రభుత్వ భూములు, ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) హద్దులు మరియు బఫర్ జోన్ పరిమాణాలను పరిశీలించడం జరుగుతోంది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ సర్వే ప్రధానంగా "భూ" అక్రమణ బఫర్ జోన్ పరిధిలో ఉన్న బహుళ అంతస్తుల నిర్మాణాలను నిర్ధారించడానికీ దోహదపడుతుందని తెలిపారు.శుక్రవారం ఉదయం నుండి, ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు తమ పనులను ప్రారంభించారు. ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రమ్య మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల ప్రకారం, సర్వేను ప్రారంభించాం. ఈ సర్వే ద్వారా భూముల హద్దులను, ఎఫ్‌టిఎల్ మరియు బఫర్ జోన్ పరిమాణాలను ఖచ్చితంగా గుర్తించడం జరుగుతుంది. నివేదికను రెవెన్యూ శాఖకు అందించి, తదుపరి చర్యలు తీసుకోబడతాయి అని వెల్లడించారు.రెవెన్యూ ఆర్ఐ అధికారి గణపతి రాథోడ్ మాట్లాడుతూ, సర్వే పూర్తయిన తర్వాత నివేదికను జిల్లా పాలనాధికారికి అందించడం జరుగుతుంది. ఈ నివేదికలో 'భూ' ఆక్రమణ అక్రమ కట్టడాలపై సమాచారాన్ని పొందుపరుస్తాం. అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తాము అని తెలిపారు. రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సర్వే ఇంకా పూర్తి కాలేదని, రేపు కూడా పూర్తి స్థాయిలో సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు ఈ చర్యలు,చెరువు పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో మరియు ప్రభుత్వ భూములను కాపాడడంలో కీలకమైన ఆధారాలుగా ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకోవచ్చని భావించారు.

## పోషకాల ఆహారం సమృద్ధిగా తీసుకోవాలి



**తరంగాలు/ ప్రతినిధి,కేసముద్రం:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం స్టేషన్లో పెనుగొండ సెక్టార్ లో శుక్రవారం పోషణ మాసంలో భాగంగా శ్రీమంతాలు,అన్న ప్రసన్న, అక్షరాభ్యాసాల వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్వో దామోదర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం అంగన్వాడి పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని,బాలామృతం, గుడ్లు,ఆకుకూరలు రకరకాల వంటలు చేస్తూ పిల్లలకు అందించే సంస్థ ఐసిడిఎస్ ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉదయశ్రీ, సూపర్వైజర్ విజయ,అంగన్వాడీ టీచర్స్ రమాదేవి,రాజమణి, పుష్పలీల, రామ జ్యోతి, లలిత, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం.

**-నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించిన మహనీయుడు**
**-తొలి,మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకం.**
**-పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి...**





**తరంగాలు/పరకాల:** నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శు క్రవారం పరకాల పట్టణంలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ హొదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించారని పేర్కొన్నారు. తొలి, మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకం అని అన్నారు.తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. పరకాల ప్రజల ఆకాంక్ష మేరకు ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటుచేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోపా నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సుపోషిత కిషోర బాలికలే
# రేపటి శక్తివంతమైన మహిళలు

**-ఐదు మండలాలలో 238 అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు 1038, బాలింతలు 678,**
**-7 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలు 4607,**
**-3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు 4011 లబ్ధి పొందుతున్నారు**
**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..**





**తరంగాలు/పరకాల** పరకాల పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన మహిళా అభవృద్ధి? మరియు ?శిశు? సంక్షేమ శాఖ? ఐసీడీఎస్? ప్రాజెక్టు పరకాల, హన్మకొండ జిల్లా? ఏడవ రాష్ట్రీయ పోషణ మాసం 2024 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నేటి సుపోషిత కిషోర బాలికలే-రేపటి శక్తివంతమైన మహిళలు అని అన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్ వారి ఆధ్వర్యంలో ఫుడ్ ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, అన్న ప్రసన్న కార్యక్రమం, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో పోషణ మాసంగా ?మహిళా ?మరియు? శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు? గర్భిణి బాలింతలు, కిషోర్ బాలికలు మరియు ?పిల్లలలో ?పోషణ స్థితి?మెరుగుపడే విధంగా ?అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోషణ మాసం అనేది పోషకాహారంపై అవగాహన కల్పించడం, పిల్లలు, గర్భిణులు, బాలింతలు, యువతుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్రమమని అన్నారు. పోషణ మాసం కార్యక్రమాల ద్వారా పోషణ మాసం ప్రత్యేకంగా గ్రోత్ వృద్ధి మానిటరింగ్, రక్తహీనత నివారణ, అనుబంధ ఆహారం, సాంకేతికత ఉపయోగకరమైన వంటి అంశాలపై దృష్టిసారించనుంది. ఏడవ రాష్ట్రీయ పోషణ మాసం 2024, నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలు అనే దీంతో సెప్టెంబర్ మాసంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నందు ఐదు మండలాలలో 238 అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు 1038, బాలింతలు 678, 7 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలు 4607,3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు 4011 లబ్ధి పొందుతున్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా? గర్భిణీలకు బాలింతలకు, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఒకపూట సంపూర్ణ భోజనం అందించబడుతుంది అని తెలిపారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు టి హెచ్ ఆర్ రూపంలో బాలమృత మరియు కోడిగుడ్లు ఇవ్వబడతాయి అని అన్నారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాల్లో ప్రతినెల పిల్లల యొక్క ఎత్తు మరియు? బరువు చూసి పిల్లలు యొక్క పోషణ స్థితి ఏ విధంగా ఉందని గుర్తించి తీవ్రలోపనం పోషణ ఉన్న పిల్లలకు ప్రత్యేకంగా బాల్యమృతం ప్లస్ ఇవ్వడం ఇస్తున్నాము. తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలకై ప్రత్యేకంగా ?వారి పోషణ స్థితిని మెరుగుపరిచే విధంగా సూపర్వైజర్ సప్లమెంటరీ? ఫీడింగ్ ప్రోగ్రాం అని కార్యక్రమం ద్వారా హెల్త్ డిపార్ట్మెంట్ తో కలిసి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి పోషణ స్థితి మెరుగుపరిచే విధంగా పనిచేయడం జరుగుతుంది. అంగన్వాడి కేంద్రాలలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అందించే విధంగా ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామన్నారు. ఇందుకుగాను ప్రస్తుతం? అంగన్వాడి కేంద్రాలను అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా మార్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అనుగుణంగా కొత్త సిలబస్ ను రూపొందించి పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించే విధంగా అంగన్వాడీ టీచర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఎంపీడీఓ జె రాములు నాయక్, సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, మరియు కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్, టీఏలు ఏ మల్లేశం, జె యాదిరెడ్డి,ఉపాధి హామీ సిబ్బంది హాజరై ఘనంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

-చల్లా ధర్మారెడ్డి..




**తరంగాలు/నడికూడ** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలం సర్వాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు భోగి ఓదెలు, మోరె మల్లయ్య లను శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారివురి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా పాఠ్యాంశంగా చేర్చాలి..

-మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల్లో ఒకరు
-ఆ మహనీయుని జీవితం రేపటిం తరానికి ఆదర్శం
-కొండా లక్ష్మణ్ బాపూజీ కి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఘన నివాళి
-తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కొనియాడారు.





**తరంగాలు/పరకాల** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని బస్సు డిపో సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల నేపథ్యంలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఆయన చేసిన కృషిని, నిస్వార్థ సేవలను మరువలేనిది అని అన్నారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు. తొలి,మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది, నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు.నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూనే, చాకలి ఐలమ్మతో సహా పలువురు ఉద్యమకారులకు న్యాయవాదిగా సేవలందించారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశారు అని,బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారు.తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నది.చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో ప్రభుత్వం అవార్డులను అందజేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు నడికూడ మండల అధ్యక్షుడు పరకాల పురపాలక కమిషనర్ కౌన్సిలర్ ఏసిపి సిఐ ఎస్ఐ పరకాల ఆర్డీఓ ఎమ్మార్వో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పోపో సంఘం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు

-40 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి నోటీసులు ఇవ్వడం తగదు
-ఆందోళన చెందుతున్న ప్రజలు
-గత సర్పంచుల హయాంలోనే ఆక్రమణలు
-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు నష్టం కలిగించేలా నాయకుల చర్యలు
-తాజా మాజీ సర్పంచ్ బట్టు శ్రీను



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలో నాలాలు ఆక్రమించారని పేర్కొంటూ ప్రజలకు అధికారులు నోటీసులు ఇవ్వడం సరికాదని తాజా మాజీ సర్పంచ్ బట్టు శ్రీను అన్నారు. కేసముద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేసముద్రం స్టేషన్ పరిధిలో కట్టు కాలువ, మార్కెట్ రోడ్,సంతోష్ నగర్ కాలనీ, అంబేద్కర్ సెంటర్,ఉప్పరపల్లి రోడ్డు ప్రాంతాల్లోని సుమారు 400 ఇళ్లకు గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. నాలాలను ఆక్రమించారని,ఏడు రోజుల్లోగా ఖాళీ చేయాలని, లేదంటే కూల్చివేస్తామని ఆ నోటీసుల్లో పేర్కొన్నారని చెప్పారు. గత 40 ఏళ్లుగా ఆయా ప్రాంతాల్లో పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఇళ్ళు,షాపులు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. అందులోనూ గత సర్పంచుల హయాంలోనే నాలాల ఆక్రమణ జరిగిందని చెప్పారు. తిరిగి మళ్లీ వారే నోటీసులు జారీ చేసేందుకు అధికారులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. నోటీసులు అందుకున్న వారు తమ ఇళ్ళను,షాపులను కోల్పోతామని తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.ఇదే జరిగితే ప్రత్యక్షంగా 2,000 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు తమ ఇళ్ళను,షాపులను కోల్పోతారని,పరోక్షంగా 5,000 మంది ప్రభావితం అవుతారని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఇక్కడ కొంతమంది నాయకుల ప్రోత్సాహంతో అధికారులతో నోటీసులు ఇచ్చేలా చేశారని ఆరోపించారు.ఈ నోటీసులపై సదరు నాయకులు ఎలాంటి స్పందన లేకుండా ఉండడమే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు.ప్రజలకు అనుకూలంగా లేకుండా పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్న నాయకులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు .అధికారులు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనుక తీసుకోవాలని,లేనిపక్షంలో నిరుపేద ప్రజలతో ప్రజా ఉద్యమాన్ని చేసేందుకు కూడా వెనుకాడబోనని స్పష్టం చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ109వ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** స్వతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు. మూడు తరాల తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

-ఉద్యమాల కొండ మన కొండా లక్ష్మణ్ బాపూజీ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని కలెక్టరేట్లో స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దశ మలిదశ తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ప్రభుత్వ అదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని వాంకిడి అనే కుగ్రామంలో ఒక నిరుపేద చేనేత కుటుంబంలో 1915 సెప్టెంబర్ 27న బాపూజీ జన్మించారు. భూమికోసం, భుక్తికోసం, నిజాం సంస్థానంలో సుదీర్ఘకాలం కొనసాగిన సంగ్రామంలో జనానికి అండగా నిలిచారు. ఆయన ఇచ్చిన 'జై తెలంగాణ' నినాదం ప్రజాబాహుళ్యాన్ని జాగృత పర్చింది. 1938లో తాను మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ లో చేరి పౌర హక్కుల ఉద్యమం, వందేమాతర ఉద్యమం, ఆంధ్ర మహా సభల్లో క్రియాశీలక పాత్ర పోషించి పలువురు జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో ఆబిడ్స్ పోస్ట్ ఆఫీసుపై, కోఠిలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ జెండా ఎగురవేసి సంచలనం సృష్టించారు. నవాబుల పాలనలో నలిగి పోతున్న ప్రజానీకాన్ని రక్షించాలంటే మీర్-ఉస్మాన్ అలీఖానును అంతమొందించడం ఒక్కటే మార్గమని భావించి షోలాపూర్, బొంబాయి, అహ్మదాబాద్ లలో 'పహాడీ' (కొండ) పేరుతో ప్రచ్ఛన్న కార్యకలాపాలు నిర్వహించి నిజాం రాజుపై బాంబు దాడికి వ్యూహం రచించారు. రెండు దఫాలు మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా సేవలందించారు. ముల్కీ ఉద్యమం నుండి మొన్నటి తెలంగాణ ఉద్యమం దాక ముందుండి నడిపించారు. కార్మికులను, చేతివృత్తుల వారిని సమీకరించి సహకార రంగం పరిధిలోకి తీసుకొచ్చారు. బీసీల స్థితిగతులను అధ్యయనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కాకా కాలేల్కర్ కమిటీ, మండల కమిషన్లకు జనాభా దామాషా ప్రకారం రేజర్వేషన్లతో పాటు రాజ్యాధికారంలో బీసీలకు వాటా దక్కేలా చూడాలని నివేదించారు. ప్రభుత్వాలు సమగ్ర కుల గణన చేపట్టి ఆ దిశలో ముందడుగు వేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.వారి ఆశయాలను, ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు గొట్టిపాముల, బాబురావు, బట్టు రామ చంద్రయ్య, కడారి వెంకటేష్, రత్నపురం పద్మ, మెరుగు మధు, తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల కోసం పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

-బీసీ కమిషన్ మెంబర్ రాపోల్ జయప్రకాష్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా బీసీ కమిషన్ మెంబర్ రాపోలు జయప్రకాష్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ కమిషన్ మెంబర్ రాపోలు జయప్రకాష్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ భారతదేశ సేవకై ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై అట్టడుగు బలహీన వర్గాల అభ్యున్నతి మార్గదర్శకాలు రూపకల్ప చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాబూజీ ఆయన ఆశయాల కోసం నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారత దేశ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బలహీన వర్గాల కుల గణన కోసం భారతదేశ వ్యాప్తంగా బహుజనుల అభ్యున్నతి కోసం పిలుపునివ్వడాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గ సహచరులు కుల గణనను వెంటనే ప్రారంభించాలని సంకల్పించడం వెంటనే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసేంతవరకు తన స్వగృహాన్ని తన యావత్ ఆస్తిని తెలంగాణ ఉద్యమం కోసం అర్పించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాబుజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు పడిగెల ప్రదీప్, దేవా గౌడ్, కసుబ శ్రీనివాసరావు, ఆంజనేయ స్వామి, కృష్ణారెడ్డి, హరిరాజు, రావుల రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మండల అభివృద్ధి అధికారి జె రాములు నాయక్**

**-పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని పరిశీలించిన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శుక్రవారం రోజున స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ఆత్మకూరు గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు పరిసర గ్రామాల పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రారంభించిన మండల అభివృద్ధి అధికారి జె రాములు నాయక్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం పారిశుధ్యంతో సహవాసం చేసే పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని పరిశీలించి వారి రక్త సాంపిల్స్ ను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ పంపించి , అవసరమైన మందులను పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఎల్మినేటి లోకేష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కరుణాకర్, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ సుదర్శన్, ఏఎన్ఎం పరకాల మమత, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోలియం,సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా ఎంపీ రవిచంద్ర



**తరంగాలు/ హైదరాబాద్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం,సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా తిరిగి నియమితులయ్యారు.ఈ మేరకు పార్లమెంట్ బులెటిన్ విడుదల చేసింది,పలు శాఖల స్థాయి సంఘాలకు సభ్యులను నియమిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది.ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు మొదటిసారి ఎన్నికైనప్పుడు కూడా ఇదే స్థాయి సంఘం సభ్యులుగా నియమితులయ్యారు.రాజ్యసభకు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా నియమించిన విషయం తెలిసిందే.

## బాపూజీ సేవలు చిరస్మరణీయం

**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా ...**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.శుక్రవారం మాజీ మంత్రి,తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బిసి సంక్షేమ శాఖ వరంగల్ కొత్త వాడ జంక్షన్ వద్ద గల బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులు, కార్పొరేటర్లు గుండేటి నరేందర్, దిడ్డి కుమార స్వామి, తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు , గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోకారం గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ సూచన మేరకు శుక్రవారం గ్రామంలో సభ్యత నమోదు కార్యక్రమము నిర్వహించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ సభ్యత్వం స్వచ్ఛందంగా తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు రమేష్,కిసాన్ మూర్చ మండల ఉపాధ్యక్షులు కట్ట దానయ్య,బూతు అధ్యక్షులు ఎరువ కిష్టయ్య,చెరుకు ప్రేమ్ కుమార్,రాధారపు మల్లేష్,భైరు వెంకటేష్,అంబాల స్వామి,భైరు మల్లేష్ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడల పోటీలు ప్రారంభం...




**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** జె డ్పి హెచ్ ఎస్.ఝల్లి వేదికగా 68వ ఎస్ జి ఫ్ ఐ.చెన్నారావుపేట. నెక్కొండ మండలాల జోనల్ స్థాయి క్రీడలు(ఖోఖో, కబడ్డీ,వాలీబాల్) అట్టహాసంగా ఆరంభమయ్యాయి.పుణ్య ధంపతులు కీ.శే.తొగరు విజయా,గోవర్ధన్ రెడ్డి. జ్ఞాపకార్థంతో వారి కుమారుడు చెన్నారావుపేట 'పి ఎ సీ ఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి ఆర్థిక సహాయకారంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది.వివిధ పాఠశాలల క్రీడాకారులు తమ తమ నైపుణ్యాలను పరీక్షించుకునేందుకు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యాజమాన్యం, యువకులు,వివిధ గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సిబ్బందిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం..





**-ఈ ఘటనకు సంబంధించిన వారు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించేది లేదు...అటవీ అధికారులపై దాడికి తెగబడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి,కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటాం...**

**-ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అధికారుల కుటుంబాలకు భరోసా ఇచ్చిన మంత్రి సురేఖ.**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** అడవుల పరిరక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న అటవీ సిబ్బందిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు.ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్, గంగారం సెక్షన్ పరిధిలోని దామరవాయి బీట్ -2 లోని అటవీ ప్రాంతంలో దుండగుల దాడిలో గాయపడి, వరంగల్ ములుగు రోడ్ లోని గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర లను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం గార్డియన్ హాస్పిటల్ కు చేరుకుని వారు చికిత్స పొందుతున్న వార్డులోకి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దుండగులతో ఘర్షణకు దారి తీసిన పరిస్థితులను డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మంత్రి సురేఖకు వివరించారు. చికిత్స పొందుతున్న అటవీ అధికారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసానిచ్చారు. వారికి జరిపిన పరీక్షలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వైద్యాధికారులతో చర్చించారు. మెరుగైన చికిత్సను అందించాలని వారికి సూచించారు. వారు పూర్తిగా కోలుకునే దాకా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని డిఎఫ్ఓ ను మంత్రి సురేఖ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, అటవీ సంపద పరిరక్షణే ధ్యేయంగా సైనికుల్లా పోరాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసేవారు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు.అటవీ అధికారుల పై జరుగుతున్న దాడులు, వారు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల పై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ దిశగా చేపట్టాల్సిన సంస్కరణల పై సీఎం రేవంత్ రెడ్డి, అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చిస్తానని మంత్రి తెలిపారు. అటవీ అధికారుల పై దాడికి తెగబడిన వారి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి, కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# తెలంగాణ ఏర్పాటులో బాపూజీది కీలక పాత్ర..





**-హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు....**

**-బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీ డా. కడియం కావ్య.**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** స్వాతంత్ర పోరాటం,నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి,దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించి రాజకీయ నాయకుడిగానే కాదు, రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తి పొంది చరిత్ర పుటల్లో స్వయం కృషితో తన పేరును తనే లిఖించుకున్న గొప్ప ప్రజ్ఞాశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఉద్యమాలే జీవితంగా బతికి, తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారపోసిన ధీశాలి బాపూజీ అని వెల్లడించారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకోవడమే కాకుండా తెలంగాణ వచ్చే వరకు ఏ ఒక్క పదవిని తీసుకోనని చెప్పి ఆచరించిన మహా నిష్టాగరిష్ఠుడు బాపూజీ అని తెలిపారు. నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన తరగతుల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, తెలంగాణ రైతాంగ పోరాటం, స్వాతంత్ర్యోద్యమం, ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలు చేసిన బహుముఖ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. బాపూజీ లాంటి నిస్వార్ధ నాయకుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. బాపూజీ లాంటి మహనీయులకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తున్నారని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన యూనివర్సిటీ కిఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టారని తెలిపారు.బాపూజీ లాంటి నాయకులు చేసిన పోరాటాల నుండి ప్రతీ ఒక్కరూ స్ఫూర్తి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బిసి కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే. అమరలింగేశ్వరరావు,గ్రేడ్ 3 అధికారి రాజేంద్రప్రసాద్,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు చిదురాల వసంతరావు,ఓలం రమేష్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఓలం ప్రభు కిరణ్, మరియు కోశాధికారి రమేష్, ఆకాష్,మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఏఐఎఫ్టీవో ఉపాధ్యక్షురాలిగా నూకల గీత




**తరంగాలు ప్రతినిధి/మహబూబాబాద్:** అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఏఐఎఫ్టీవో) ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన మానుకోటకు చెందిన నూకల గీతను చిన్ననాటి స్నేహితులు ఘనంగా సన్మానించారు. గురువారం రాత్రి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అ ఆ.. ల దోస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమం గీతకు జ్ఞాపిక అందించి పూల బొకే శాలువతో అభినందించారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ గత ఇరవైయ్యేండ్లుగా తన ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. మరోవైపు వారసత్వంగా వచ్చిన పోరాట స్ఫూర్తి, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొన్న గీత పీఆర్టియూ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ మహిళాసాధికారత కోసం అనుక్షణం పోరాటం చేస్తోందని కొనియాడారు. ఓ మహిళగా ఉన్నత పదవుల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న గీత మాలాంటి స్నేహితులకు, మానుకోటకు గర్వకారణమన్నారు. తన జీవిత ప్రస్థానంలో మరెన్నో విజయాల మైలురాళ్లు దాటాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు జన్నారెడ్డి శ్రీనివాస్, ఆకుల హైమావతి, ఆగుర్తి రాజేందర్, శోభ, చుక్క శ్రీనివాస్, వంగ రవికుమార్ రెడ్డి, రామరాజు మేనక, చిన్నారి మాన్విత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గొప్ప చరిత్ర కలిగిన నగరం ఓరుగల్లు

















**-పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది...**
**-వరంగల్ ఎంపీ కడియం కావ్య...**
**-యువ టూరిజం క్లబ్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి...**
**-కాకతీయుల చరిత్ర పై అవగాహన అవసరం..**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** గొప్ప చరిత్ర కలిగిన నగరం ఓరుగల్లు అని,పర్యాటక రంగంలో ఓరుగల్లు ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం(సెప్టెంబర్ 27)ను పురస్కరించుకొని వరంగల్ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ కోటలో ఏర్పాటు చేసిన వేడుకలలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం పి మాట్లాడుతూ కొత్త ప్రదేశాల సందర్శన వల్ల విజ్ఞానం తో పాటు చారిత్రక అంశాలపై వాస్తవిక దృక్పదం అలవడుతుందని విహార యాత్రలు వినోదం కోసమే కాకుండా విజ్ఞాన సాధనలుగా, అనుభవ సారాలుగా మారాయన్నారు. చారిత్రక విశిష్టత లు కలిగిన ఓరుగల్లు ప్రాంతం లో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, కాకతీయుల సామ్రాజ్యంలో ఓరుగల్లు నగరం రాజధానిగా విలసిల్లిందని కాకతీయులు నిర్మించిన అద్భుత ఆలయాలు, గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని, వాటికీ పూర్తి స్థాయి గుర్తింపు లభించడం లేదని పర్యాటక రంగంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం అవసరమైన నిధులు మంజూరు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**-కాకతీయుల చరిత్ర పై అవగాహన అవసరం..**
**జిల్లా కలెక్టర్ సత్య శారద..**

దేశ ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక రంగాలలో పర్యాటక రంగం ప్రముఖ పాత్ర వహిస్తుందని పర్యాటక రంగం పట్ల అవగాహన కలిగి సంస్కృతులను గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లాలో గల పర్యాటక ప్రాంతాలను విద్యార్థులు సందర్శించి కాకతీయుల చరిత్ర తో పాటు శిల్ప సౌందర్యం అద్భుతమైన కళా ఖండాల ప్రాశస్త్యం పట్ల అవగాహన కలిగిఉండాలన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం జిల్లాలో యువ టూరిజం క్లబ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పర్యాటకం యొక్క ప్రాముఖ్యత మరియు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక విలువలపై సమాజంలో అవ గాహన పెంపొందించడానికి శుక్రవారం జాతీయ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పర్యాటక రంగం యొక్క ప్రచారం, యువ టూరిజం క్లబ్ లను గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. హాస్పిటాలిటీ సెక్టార్లో నైపుణ్యం కలిగిన టూరిస్ట్ గైడ్లుగా మరియు వాలంటీర్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడ0 చాలా అవసరం అన్నారు. ప్రతి కళాశాల మరియు పాఠశాల ఒక ప్రత్యేక టూరిజం క్లబ్ను ఏర్పాటు చేసి క్లబ్ల పనితీరుపై బాధ్యత వహించేలా ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్ కో-ఆర్డినేటర్ లను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు ఖిలా వరంగల్ ఖుష్ మహల్ నుండి మధ్య కోట శిల్పాల వరకు నిర్వహించిన ర్యాలీలో ఎంపి, కలెక్టర్ అధికారులు, టూరిజం యూత్ క్లబ్ సభ్యులు, ఎన్ సి సి క్యాడేట్ లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ఎంపీ కలెక్టర్ ఖిలా వరంగల్ లోని కాకతీయ శిల్ప సంపదను కళాఖండాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా టూరిజం అధికారి శివాజీ, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల కళాశాలల అధ్యాపకులు, యూత్ టూరిజం క్లబ్ సభ్యులు, ఎన్సిసి క్యారెట్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాటలను
# వక్రీకరించి మాట్లాడటం సిగ్గుచేటు..

**-సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన్నే బాబూరావు...**



**తరంగాలు ప్రతినిధి వర్ధన్నపేట :** ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్ నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇటీవల హైదరాబాద్ లోని మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన మాటలను వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన్నే బాబూరావు అన్నారు.శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మన్నే బాబురావు మాట్లాడుతూ మాదిగ కులం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని మాల కులస్తులు మాత్రమే వేశారని అన్నట్లు వక్రీకరించి ఎమ్మెల్యే నాగరాజు ను రాజీనామా చెయ్యాలి అని అనడం పద్ధతి కాదన్నారు.మాల కులస్తులు 6000 మంది ఉంటే 60000వేళ మంది మాదిగలు ఉంటే గతంలో మంద కృష్ణ మాదిగ మధిర, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఎందుకు గెలువలేదని హెద్దేవా చేశారు.ఎం. ఆర్.పి.ఎస్ నాయకుల దృష్టిలో ఎమ్మెల్యే నాగరాజు కేవలం మాల కులస్తుల కోసం మాత్రమే పనిచేస్తున్నట్లు మాలలకె ఏజెంట్ అన్నట్లు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. సబ్బండ కులాల కోసం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి కె.ఆర్ నాగరాజు అని తెలిపారు.ఎక్కడ సందు దొరుకుతదో అన్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎదురు చూస్తున్నారని ఇకనుండి అయిన ఎమ్మార్పీఎస్ నాయకులు బీజేపీ మాయలో ఉండి పనిచేయడం మానుకోవాలని మన్నే బాబూరావు హితువు పలికారు.

**-మాల మాదిగ కులాలకు సమం న్యాయం చేసే వ్యక్తి కె.ఆర్ నాగరాజు**

ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఎక్కువ మందికి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో దళితులకు అందులోను మాదిగలకు లబ్ధి కలిగించే విదంగా అడుగులు వేస్తున్నారని కాంగ్రెస్ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటున్న కులాలు మాదిగ ఉప కులలు మాల ఉప కులలని తెలిపారు.దళిత కులాలు



ఎప్పటికి బీజేపీ పార్టీని ఆదరించవని ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు ఈ విషయాన్ని గమనించి బీజేపీ పార్టీకి దూరంగా ఉండాలని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెపాక సమ్మయ్య,ఐత ప్రవీణ్,చీటూరి రాజు,రవి,కౌన్సిలర్ రవీందర్,కొండేటి మధు,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ ఎమ్మార్వో ఆఫీస్ స్థానిక పోలీస్ స్టేషన్ లలో శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ సారథి జయంతి సందర్భంగా వారి ఫోటోకుపూలమాలవేసి ఘనంగా నివాళుఅర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.ఎం,విజగన్నాదరావు, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఎస్సై యుగేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది,ఈ జీ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇటీవల మృతి చెందిన కూర శివమ్మ మరియు బుచ్చిమల్లు కుటుంబాలకు ఒక్కొక్కరికి 5,000 రూపాయలు చొప్పున మండల కేంద్రంలోని భాస్కర్ మెడికల్ షాప్ యజమాని,కాంగ్రెస్ నాయకుడు కొండూరు భాస్కర్ ఆర్థిక సహాయంఅందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,బత్తిని సైదులు,కాసుల వెంకటేశం,కొండూరు సాయి,ఎంఎస్ గౌడ్, బత్తిని నగేష్, గొలుసుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# యువ టూరిజం క్లబ్‌ల నమోదులో వరంగల్ జిల్లాకు ద్వితీయ స్థానం...

**-మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్...**
**-ద్వితీయ స్థానం సాధించడం సంతోషంగా ఉంది...**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద మొమెంటో అందుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భం గా శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటి మేనేజ్మెంట్ (ఎన్ ఐ టి హెచ్)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఈ బహుమతిని స్వీకరించారు.ఈ సందర్భంగా అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో యువ టూరిజం క్లబ్ ల నమోదు పై ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్ల ద్వితీయ స్థానం సాధించడం సంతోషంగా ఉందని,జిల్లా వ్యాప్తం గా నిరాదరణకు గురైన 14 ఆలయాలను గుర్తించి వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పర్యాటకం, సంస్కృతీ సంప్రదాయాలు, వార సత్వ సందపపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా భవిష్యత్తులో పర్యాటకం వల్ల కలిగే లాభాలు,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పర్యాటక అనుబంధ రంగాల అభివృద్ధి తదితర అంశాలపై చిన్నప్పటి నుంచే పెంచుకునే అవకాశం యువ క్లబ్బుల ద్వారా విద్యార్థులకు కల్పించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ వాణి ప్రసాద్, డైరెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.




## లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన మందులను సీజ్ చేసిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్వీన్ కుమార్





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మండలం దత్తప్పగూడెం గ్రామంలో శుక్రవారం రోజు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ క్లినిక్ లో లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన మందులను సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో పోలబోయిన బిక్షపతి లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన మందులను సీజ్ చేయడం జరిగింది. మొత్తం విలువ 30,000/-రూపాయలు వుందని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్వీన్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో లైసెన్స్ లేకుండా ఎవరు మందులు అమ్మకూడదు అన్నారు. లైసెన్స్ లేకుండ అమ్మినవారిపై కటినంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. అక్రమంగా మందులను నిల్వ ఉంచిన పోలబోయిన బిక్షపతిని మందులను రామన్నపేట కోర్ట్ లో అప్ప చెప్పడం జరిగింది అన్నారు. ఎవరైనా ప్రభుత్వ లైసెన్స్ తీసుకొని క్లినిక్ లు నిర్వహించుకోవాలన్నారు.

## బేటీ బచావో బేటీ పఢావో అవగాహన కార్యక్రమం




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
మహబూబాబాద్ జిల్లా స్టేషన్ కేసముద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజు అధ్యక్షతన "బేటి బచావో" "బేటి పడావో" అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం మహేశ్వరి మాట్లాడుతూ బాలల హక్కుల గురించి తెలియ చేయడము అయినది. బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వియోగము చేసుకోవాలని నేడు అమ్మాయిలకు రక్షణ కరువైందని వారి పట్ల లింగ వివక్షత చూపుతున్నారని అన్నారు. అలా కాకుండా అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని తెలియజేసారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని తెలియజేశారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సోచట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత మరియు హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 గురించి చెప్పడము అయినది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం , మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ మహేశ్వరి, అరుణ, సంధ్యరాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

## వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రుల పూర్తి బాధ్యత పిల్లలదే...







**-వృద్ధుల పట్ల నిర్లక్షం వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు..**
**-వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి**
**-జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా.**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రుల పూర్తి బాధ్యత వారి పిల్లలదే అని,వారి పట్ల నిర్లక్షం వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని,వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం (అక్టోబర్ 01)సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ కూడలి వరకు నిర్వహించతలపెట్టిన ర్యాలీ ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి సంక్షేమం కోసం సంబంధిత విభాగాల అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన వరంగల్, వర్ధన్నపేట సీడీపీఓలు సూపర్ వైజర్ లు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అరుణా దేవి, హేమలత, ఎఫ్ ఆర్ ఓ అనిరుద్ యాదవ్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది, వయోవృద్ధుల కమిటీ సభ్యులు,వృద్ధశ్రమాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల లో రేబిస్ వ్యాధిపై అవగాహన సదస్సు



**తరంగాలు/సంగెం**
మండల కేంద్రంలో ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవ సందర్భంగా శుక్రవారం సంగెం మండల స్థానిక వెటర్నరీ డాక్టర్ వల్లే రాజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్తిని, విద్యార్థులకు రేబిస్ వ్యాధి వల్ల కలిగే పరిణామాలు అందుకు సంబంధించి ముందస్తూ చర్యలు ప్రజలు జంతువుల పట్ల ప్రదానంగా కుక్కకాటు వల్ల రేబిస్ వ్యాధి ఎలా సంక్రామిస్తుంది మనకు తెలియకుండా మరియు రేబిస్ వ్యాధి లక్షణలు ఎలా ఉంటాయి అనే అంశాల పట్ల విద్యార్థులకు చాలా వివరంగా తెలియచేసారు. మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటాను అని ప్రజలు యొక్క జంతు సంరక్షణ పట్ల వాటి వల్ల మానవుని పరస్పర సంబంధం పట్ల అవగాహనా కలిగి ఉండాలని కోరారు... ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు గ్రంధపాలకులు రాజకుమార్, అధ్యాపకులు బుచ్చి రెడ్డి, కుమారస్వామి, యాక సాయిలు, నాగరాజు,అనిల్ కుమార్,రాఖీ, మాధవి, సుధీర్ కుమార్, అక్రమ్ అలీ,కార్తీక్, రమాదేవి, విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు..

## సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అవార్డు కార్యక్రమం

**-సరోజినీ నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్**
**-ముఖ్యఅతిథి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నగరంలో రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ...శ్రీమతి సరోజినీ నాయుడు గొప్ప సంఘసంస్కర్త ,గాన కోకిల , స్వతంత్ర సమరయోధురాలు అటువంటి వీరవనిత, సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆదర్శంగా తీసుకోవాలని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ గొప్పగా చాటి చెప్పారు.సఖి జాతీయ మహిళా మండలి దేశవ్యాప్తంగా విస్తరించినదని, జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించినదని, పేదవారికి సహాయం చేయడమే ముఖ్య లక్షంగా ముందుకు కొనసాగుతుందని అన్నారు .ఇప్పటికే 972 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేశారని , భవిష్యత్తులో వృద్ధ ఆశ్రమాలను ,బాలికల ఆశ్రమాలను ,బాలుర ఆశ్రమాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు . సఖి జాతీయ మహిళా మండలి పేదవారికి అండగా ఉంటుందని ,దారిద్ర రేఖకు దిగువున ఉన్న వారిని ఆదుకుంటుందని, వృద్ధులను,వికలాంగులను,వితంతువులను,అనాధ బాల బాలికలను ఆదుకోవడమే సఖీ జాతీయ మహిళా మండలి ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ,ఆంధ్ర ప్రాంతల నుండి మహిళలు మరియు వివిధ రాష్ట్రాల నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగినది.అలాగే సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు వివిధ జిల్లాల నుండి వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి అవార్డ్స్ అందజేశారు.తదనంతరం రాష్ట్రాల నుండి వచ్చిన మహిళలు ఫౌండర్ నరాల సత్యనారాయణ ఘనంగా సన్మానించారు.



## తహసిల్దార్ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజ జయంతి



**తరంగాలు/నడికూడ**
ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజ 109వ జయంతి సందర్భంగా ఆశ్చర్యకొండ బాపూజీ లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి తహసిల్దార్ జి నాగరాజు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం. వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించారని పేర్కొన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ లావుడియా హేమానాయ శంకర్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి, ఎంపీఎస్ఓ సునీత, మండల్ సర్వేర్ లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ విజేందర్, మహేష్, ఈశ్వర విజయలక్ష్మి, రికార్డు అసిస్టెంట్ ఆరోగ్యం ప్రభాకర్, రాణి, ధరణి, ఆపరేటర్ శివ, అటెండర్ వీరస్వామి, సంపత్ చైన్ మెన్ రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయడం మర్చిపోయిన అధికారులు.

**-ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని వైనం.**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలో అర్పనపల్లి గ్రామ శివారు నుండి సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు వరకు కేసముద్రం నుండి గూడూరు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై, రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గూడూరు నుండి కేసముద్రం వరకు రహదారుల శాఖ అధికారులు గతంలో నూతన రోడ్డు చేసి అర్పనపల్లి గ్రామ శివారులో ఉన్న ప్రాంతంలో దాదాపు ఒక కిలోమీటరు వరకు రోడ్డు వేయడం మార్చినట్టున్నారు. పూర్తిగా ధ్వంసమైన ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. వర్షం వచ్చినప్పుడల్లా రోడ్డు మధ్యలో ఉన్న గుంతలలో నీరు నిలిచి ఉండడంతో లోతును గుర్తించని ప్రయాణికులు అందులో పడి ప్రమాదాలకు గురవుతున్న రహదారుల శాఖ అధికారులు దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లిన, కనీసం రహదారుల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని ప్రజలు వాపోతున్నారు. వెంటనే రహదారుల శాఖ అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమత్తులు చేయాలని లేని పక్షంలో గ్రామస్తులు అందరూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత...

**-ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం,15 కేజీల నూనె డబ్బా అందజేత...**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గాయాల శ్రీనివాస్ అనే యువకుడు ఇటీవల హార్ట్ ఎటాక్ తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలప్ అధినేత, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,15 కేజీల నూనె డబ్బా వారి సంస్థ నిర్వాహకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,అమ్మిరెడ్డి,మహేందర్రెడ్డి, సంపత్, రాము,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లాల సుధాకర్ , బచ్చలి యాకయ్య పాటు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా ధర్మారెడ్డి పరామర్శ..



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
ఆత్మకూరు మండలం పెద్దాపూర్, గుడేప్పాడు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ గ్రామంలో..ఒర్రె స్వామి,గోనే కమలమ్మ.. గూడెప్పాడ్ గ్రామంలో మేక సరోజన, తీనేటి లక్ష్మి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భాదిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా గుడెప్పాడ్ మాజీ ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# నిఖార్సయిన తెలంగాణ వాది బాపూజీ

**-బొద్దుల రంజిత్ కుమార్ నేత...**



**తరంగాలు ప్రతినిధి/మహబూబాబాద్:**
తన కోసం కాకుండా జనం కోసం బ్రతికిన గొప్ప మానవతా వాడి కొండా లక్ష్మణ్ బాపూజీ అని,ఆ మహనీయునికి భారత రత్న ప్రకటించాలని మహబూబాబాద్ పద్మశాలి యువజన నాయకులు బొద్దుల రంజిత్ కుమార్ నేత డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పత్రికా సమావేశం లో కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక స్వతంత్ర సమరయోధునిగా , నిజం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొనటమే కాకుండా 1969 తెలంగాణ పోరులో సైతం పాల్గొని తన ఆకాంక్షని చాటుకున్నారు . బీసీల కోసం, బీసీల అభ్యున్నతికి తన జీవితాన్నే ధారపోసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారు చూపిన పోరాట దారి మనకు సదా స్ఫూర్తి దాయకం అన్నారు. జనాభా సగానికి పైగా ఉన్న బీసీ లకు చట్ట సభల్లో రాజకీయ రిజేశ్వషన్లు విద్య వైద్య రంగంలో సమాన వాటా బీసీ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు , అర్హులైన ప్రతి బీసీ కి సబ్సిడీ రుణాలు అందించాలని, బీసీ హక్కుల కోసం బీసీ బంధువులు ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగె నిరంకుశ నిజాం వ్యతిరేక మరియు తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన వాడు పద్మశాలి ముద్దు బిడ్డ మన కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్యోద్యమంలో మరియు నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్న నిఖార్సయిన తెలంగాణ వాది అని తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవ వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి . కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం మరువరాదని,తన స్వంత నిధులు ఖర్చు చేసి ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన బాపూజీ దళిత బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారు. ప్రత్యేకించి వివిధ కులాల కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి, రాష్ట్ర చేనేత సహకార రంగానికి, కుల వృత్తుల అభ్యున్నతికి కృషి చేశారని, అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అయన కోరారు ఈ కార్యక్రమలో యువజన నాయకులు కొండి సాయిరాం కిరణ్, మెతుకు కుమార్, సాయిరాం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ సంస్థలకు అప్పగించవద్దు

**-ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న**




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం బోడ మంచ తండాలో ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ సంస్థలకు అప్పగించవద్దని కోరుతూప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలైనటువంటి ఢిల్లీ ,పంజాబ్, హర్యానా,కేరళ, తమిళనాడు, కర్ణాటకలలో భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్నపెన్షన్స్, స్కాలర్ షిప్స్ లాంటివి అమలు చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ ఆధీనంలో ఉండబడిన వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ఆలోచనలను ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. వెల్ఫేర్ బోర్డు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని వెల్ఫేర్ బోర్డుకు అడ్వైజర్ కమిటీనీ నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న పోస్టులు యగు ఏ ఎల్ ఓ,ఏసిఎల్, డి సి ఎల్,జే సిఎల్,సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు నాయకులు ధారావత్ రమేష్ ,బాలు, కుమారస్వామి, మల్బూర్ రమేష్ ,జరుపల బాలు, జై తార, జి రమేష్, బోడా మంగ్య , సోనా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత


**-ఆడబిడ్డలకు శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ కానుక**
**-మైలారం ఆడపచులకు చీరల పంపిణీ**
**- పురిటిగడ్డ మైలారంకు నేనేప్పుడూ సేవకుడినే**
**-ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:**
ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగకు పెద్దన్నలా మారి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మహిళలకు బతుకమ్మకానుకగా చీరలు పంపిణీ చేశారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయపర్తి మండలం మైలారంలో 700మంది మహిళలకు ఉచితంగా చీరలు అందించారు. ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సృష్టికి మూలం అమ్మ..ఆడబిడ్డలంతా సంతోషంగా జరుపుకునే పండగ బతుకమ్మ..ఇలాంటి పండగ సందర్భంగా చీరలు పంపిణీ చేసి ఆడబిడ్డల సంతోషంలో పాలుపంచుకోవడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్లుగా తాను ఎంత ఎదిగినా..ఎన్ని పేరుప్రఖ్యాతులు సంపాదించినా..నా పురిటిగడ్డ మైలారం కు ఎల్లప్పుడూ సేవకుడినేనని అన్నారు. ఈ కార్యక్రమంలో లేతాకుల మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోల సంపత్, సాయి కిరణ్ , మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఖాళీ గన్ని సంచులకు 50రూపాయలు చెల్లించాలి...

**-ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి నిర్మలకి మెమోరాండం అందజేసిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్.**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రైతుల ఖాళీ సంచులకు 50 రూపాయల చొప్పున రైతులకు చెల్లించే విధంగా మార్కెట్ బైలాను అమలు చేయాలని కార్యదర్శి నిర్మల కి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరఫున మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల పత్తి, మిర్చి కాళీ గన్ని సంచులకు 50 రూపాయల చొప్పున వ్యాపారస్తులు చెల్లించాలని, రైతులు బస్తాకో కంటికి 80 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అయితే వ్యాపారస్తులు (ఖరీదార్లు) నుండి రైతులకు బస్తకోకంటికి 30 రూపాయలు మాత్రమే చెల్లించడం జరుగుతుంది. ఈ విధంగా చెల్లిస్తున్న రూపాయలు మార్కెట్ బైల అనుసారంగా రెండు సంవత్సరాలకు ఒకసారి ఇట్టి బస్తాలకు రేట్లు పెంచవలసిన అవసరం ఉంటుంది. కానీ రెండు సంవత్సరాలు కావస్తుంది. కావున మార్కెట్ కార్యదర్శి చొరవ చూపి కాళీ బస్తకో కంటికి ఇప్పుడు చెల్లిస్తున్న 30 రూపాయలతో పాటు మరో20 రూపాయలు పెంచి మొత్తంగా 50 రూపాయలు రైతుల ఖాళీ బస్తకోకంటికి వ్యాపారులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్యదర్శిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదేల రాజయ్య తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, ఊరటి అంశాలు రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిరుల రవీందర్ జిల్లా కోశాధికారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ బ్రోచేర్ విడుదల





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
వరంగల్ జిల్లా హనుమకొండ భద్రకాళి దేవాలయంలో ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ బానోత్ రవీందర్,మల్లేశం,కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో భద్రకాళి పూజారులచే ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ బ్రోచేర్స్ ని పూజ చేయించి భద్రకాళి అర్చకుల చేతులమీదుగా దేవాలయంలో విడుదల చేసారు. అనంతరం ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ కార్యాలయంలో సభ్యత్వం నమోదు చేయడం తో పాటు ప్లాట్స్ బుకింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కమిటీ సభ్యులందరికీ చైర్మన్ బానోత్ రవీందర్ నాయక్, మల్లేశం,కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లంబాడా లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, అలువాల రాజ్ కుమార్, సోమేశ్వర్, భూక్య మోహన్ నాయక్, అశోక్, పున్నం, కరంటోత్ తిరుపతి నాయక్, లాకవత్ సుమన్, తాళ్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో ద్రవిడ కజకం కార్యాలయం సందర్శన

**-ఎంపీ వద్ది రాజ్ రవిచంద్ర మాజీ మంత్రి గంగుల,శ్రీనివాస్ యాదవ్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్ తదితరులతో కలిసి చెన్నైలోని ద్రవిడ కజకం (డీకే) కార్యాలయాన్ని సందర్శించారు.బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గనిర్దేశనం,వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సూచన మేరకు పార్టీకి చెందిన బీసీ నాయకులతో కూడిన 40మంది ప్రతినిధుల బృందం తమిళనాడులో వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక,రాజకీయ స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు గాను గురువారం చెన్నై వెళ్లిన విషయం తెలిసిందే.ఈ బృందం గురువారం తమిళనాడు ప్రభుత్వ బీసీ,ఎంబీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి విజయ్ రాజా కుమార్,కమిషనర్ వెంకటేష్ తదితర ఉన్నతాధికారులతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించింది.అలాగే ఈ బృందం శుక్రవారం ఉదయం తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్,బీసీ సంఘాలకు చెందిన పలువురు నాయకులతో సమావేశమై చర్చలు జరిపింది.కాగా, ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, మధుసూదనాచారి,మాజీ మంత్రులు కమలాకర్,




శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మధుకర్ తదితర ప్రముఖులు శుక్రవారం సాయంత్రం ద్రవిడ కజకం కార్యాలయాన్ని సందర్శించి ద్రావిడ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన వీరమణితో సమావేశమయ్యారు. ద్రావిడ ఉద్యమం పుట్టుక,దాని పూర్వాపరాలు, తదనంతర పరిణామాలు, వెనుకబడిన కులాల సమున్నతికి దోహదపడిన అంశాల గురించి బీఆర్ఎస్ నాయకులు డీకే అధ్యక్షులు వీరమణిని అడిగి తెలుసుకున్నారు.ద్రావిడ ఉద్యమానికి మూల పురుషుడు స్వర్గీయ పెరియార్ రామస్వామి నాయకర్ ఫోటోలు ఉపయోగించిన వస్తువుల ప్రదర్శనను బీఆర్ఎస్ నాయకులు ఆసక్తి తిలకించారు, ఉద్యమచరిత్రను డీకే అధ్యక్షులు వీరమణి బీసీ ప్రముఖులకు వివరించారు.ఈ సందర్భంగా పెరియార్ రామస్వామి నాయకర్ విగ్రహం వద్ద బీసీ ప్రముఖులు ఫోటోలు దిగారు.చెన్నై పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు గురువారం వీరనారి చిట్యాల ఐలమ్మ, శు



క్రవారం త్యాగధనులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతుల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారుద.

## అమృత్ పథకంలో వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు శంకుస్థాపన

**-చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అమృత్ పథకం ద్వారా నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచటం కోసం నూతన ట్యాంక్ ల నిర్మాణాలకు,పైప్ లను ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఆలేరు పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద,ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజ్ ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆలేరు వాగుకు నీళ్ళు వస్తున్న నేపథ్యంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి పుదీనా దండ వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

**-జెండా ఊపి బస్సును ప్రారంభించిన తెలంగాణ ఉద్యమనేత శంతన్ రామరాజు..**




**తరంగాలు ప్రతినిధి/మహబూబాబాద్:** హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సుకు మహబూబాబాద్ నుండి ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణ్ సింగ్, జిల్లా అధ్యక్షులు బొర్రోజు లింగన్న నాయకత్వంలో ఉద్యమకారులంతా హైదరాబాద్ తరలివెళ్లారు. తొలుత అమరవీరుల స్థూపానికి నివాలర్పించారు. అనంతరం జెండాఊపి బస్సు యాత్రను ప్రారంభించిన శంతన్ రామరాజు మాట్లాడారు.ఎందరో విద్యార్థులు మేధావుల బలిదానాల పునాధులపై నిర్మితమైన ఈ తెలంగాణ రాష్టంలో ఉద్యమకారులకు ఇప్పుడిప్పుడే గుర్తింపు వస్తోందన్నారు. గత పదేళ్లుగా ఉద్యమకారులకు చీదరింపులు, ఛీత్కారాలు అవమానాలే ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమానికి బాటలు వేస్తుందని ఆనందం వ్యక్తంచేశారు. 250గజాల ఇంటి జాగాను కేటాయించడంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ మండలి ఏర్పాటు చేసి వారిని అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకుంటుందనే నమ్మకం మాకుందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వానికి ఉద్యమకారులకు వారధిలా పనిచేస్తోందన్నారు. ఏదేమైనా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఉద్యమకారులను గుర్తించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. రాబోయే రోజులు ఉద్యమకారులకు స్వర్ణయుగమే అని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గుగులోత్ రాములు నాయక్, గుంజే హన్మంతు, పౌల్ రాజు, గంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** హనుమకొండలోని బాలసముద్రం ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం)లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో క్విట్ ఇండియా, ముల్కీ,తెలంగాణ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుడు, జాతి గర్వించదగ్గ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అల్లుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణు వర్దన్ రెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యాక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు మాజీ కార్పొరేటర్ అబూ బకర్ సీనియర్ నాయకులు రాజాలి, ఎర్రం మహేందర్, శ్రీకర్, ప్రభాకర్,మల్లరెడ్డి, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టుతో జిల్లా సస్యశ్యామలం

**-పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**
**- టన్నెల్ పనులు శరవేగంగా చేపట్టాలి**
**-భూసేకరణలో అలసత్వం వహించదు**
**-మంత్రులు తుమ్మల, మంత్రి ఉత్తమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్, కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలు మేరకు జల సౌదలో సీతారామ ప్రాజెక్టు పనులపై,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్,రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి మంత్రి తుమ్మల నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ యాతాలకుంట టన్నెల్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆగస్ట్ 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ పంప్ హౌజ్ లను ప్రారంభించామని మిగిలిన కాలువలను,టన్నేల్ పనులను యుద్ధ పాతిపదికను పూర్తి చేయాలని సూచించారు.ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితను పూర్తి చేయాలని ఎక్కడ కూడా అలసత్వం వహించొద్దని సూచించారు.అందుకు పాలనా పరమైన అనుమతులలో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.టెండర్ల ప్రక్రియను శరవేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరమైన అంశాలలో నిర్లక్ష్యం వహించకుండా పరస్పరం సమన్వయంతో అన్ని శాఖలు పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిర్ణిత గడువు లోపు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రైతాంగానికి ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే తన సీతారామ ప్రాజెక్టు తన చిరకాల స్వప్నం అన్నారు. ప్రాజెక్టుతో జిల్లా రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇ.ఎన్.సి లు అనిల్ కుమార్, నాగేందర్ రావు లతో పాటు సీతారామ ప్రాజెక్ట్ సి.ఇ శ్రీనివాస రెడ్డి,ఖమ్మం జిల్లా సి.ఇ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధి టీకాలు కుక్కలకు తప్పకుండా వేయించుకోవాలి



**తరంగాలు /సంగెం** ప్రపంచ రేబిస్ డే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28 న జరుగుతుంది. ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకొని రేబిష్ వ్యాధి నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన పెంపొందించడానికి, ర్యాలీలు, పరుగు పందాలు, కుక్కలకు వేసే టీకాల గురించి అవగా అవగాహన కల్పించడం మొదలగు కార్యక్రమాలు చేపడతారు. ఈ వ్యాధి జంతువుల నుండి మానవులకు సోకే అవకాశం ఉన్నందున రేబిస్ వ్యాధి గురించి అవగాహన పెంపొందించడం, రేబిష్ వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం ఈ ప్రపంచ రేబిస్ వ్యాధి ముఖ్య ఉద్దేశం. సంగెం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో ఈ వ్యాధికి సంబంధించిన టీకాలను వేస్తున్నారు. కావున మండలంలోని ప్రతి గ్రామంలో ఇండ్లలో కుక్కలు పెంచుకునేవారు శనివారం రోజు ఉదయం 10: గంటల నుండి రేబిస్ వ్యాక్సిన్ వేయించుకొని కుక్కలను కాపాడుకోవాలని మండల్ పశు వైద్య అధికారి వల్లే రాజు కోరారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలి...



**తరంగాలు ప్రతినిధి /తొర్రూరు:** కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి హాజరై లక్ష్మణ్ బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు.బహుభాషా కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు.రాజకీయవేత్తగా తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయనను కాంగ్రెస్ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,కందాడి అచ్చిరెడ్డి, ప్రసాద్ రెడ్డి,గంజి దేవేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,బిక్షం గౌడ్,బూర్గుల ప్రశాంతి,లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, అభిరామ్ నాయక్,శీలం హరిత,సురేందర్, శ్రీనివాస్, రమేష్,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు మందమర్రి లో తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరూ ఆడపిల్లలకు అన్యాయం

**-రైతు బీమా ఇప్పించడంలో నేను మీకు సహాయం చేస్తాను అని నమ్మ పలికి మోసం చేస్తున్న ఒక బుడ్డా లీడర్**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
మందమర్రి పట్టణం ఊరు మందమర్రి లో తల్లి తండ్రిని కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా మారిన సంఘటన కొన్ని నెలల క్రితం మందమర్రి పట్టణంలో చోటుచేసుకుంది. నిరుపేద కుటుంబం అయినా తండ్రి దృణాచారి. తల్లి లక్ష్మి. కుమార్తెలు ఇద్దరు అర్చన. అభిలాష. తండ్రి కొన్ని సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది. తల్లి కుమార్తెలు కూలి పని చేసుకుని జీవనం గడిపేవారు. ఇంతలో కాలం కాటేసి ఇంటి వద్ద పని చేస్తుండగా తల్లి కూడా మరణించడం జరిగింది. అదే గ్రామంలో తల్లి లక్ష్మి 48 సంవత్సరాలు. 10 గుంటల వ్యవసాయ భూమి ఉండడంతో తమ ఇద్దరూ కుమార్తెలు ఆర్థికంగా ఇల్లు గడవడానికి ఇబ్బందులు పడుతున్న. సమయంలో అదే గ్రామం ఊరు మందమర్రి కి చెందిన నేను ఒక లీడర్ ని అని చెప్పుకొని తిరిగే వ్యక్తి అర్చన .అభిలాష ఇంటి వద్దకు వెళ్లి మీ తల్లి పేరు పైన 10 గుంటల వ్యవసాయ భూమి ఉంది. కాబట్టి మరణించిన రైతు కుటుంబానికి రైతు బీమా వస్తుంది. మీరు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు. నేను మీకు సహాయం చేస్తాను అని నమ్మించి. తీరా రైతు బీమా ఐదు లక్షల రూపాయలు వచ్చాక లీడర్ అని చెప్పుకొని తిరిగే ఆ వ్యక్తి అసలు రూపం బయటపడింది. అసలే ఏమి దోచలేక దీన స్థితిలో ఉన్న అర్చన. అభిలాష లను మీకు వచ్చిన డబ్బుల నుండి నాకు కొంత డబ్బులు ఇవ్వాలని అలాగే అధికారులకు కూడా ఇవ్వాలని ఆ వ్యక్తి తల్లి .తండ్రి కోల్పోయిన ఆడపిల్లలను అడగడంతో ఇరుగుపొరుగువారు చూసి విని ఊరంతా పాకడంతో ఆపదలో ఉన్న ఆడపిల్లలను ఆదుకోవలసిపోయి ఇలాంటి అకృత్యాలకు పాల్పడే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అక్కడి గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మృతుల భౌతిక దేహాలకు ఆరూరి నివాళి





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 66 వ డివిజన్ హసన్ పర్తి గ్రామానికి చెందిన వెంగళ సారయ్య,అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్ ఐ మహమ్మద్ వలీ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.విరి వెంట స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు, మల్లారెడ్డిపల్లి చైర్మన్ జక్కు రమేష్ గౌడ్ గారు, చక్రం రాజేశ్వరరావు గారు, పిట్టల కుమార్ స్వామి గారు, పెద్దమ్మ శ్రీనివాస్ గారు, శీలం పృథ్వీరాజ్ గారు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నర్సంపేట పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయులు విడుదల చేయాలి...

**-గురుకులాలకు ,సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి..**




**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం చేయాలి.ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈరోజు స్థానిక నర్సంపేట పట్టణంలోని ఆర్డిఓ ఆఫీసులో ఏవో. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ) ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం విడ్డూరంగా ఉంది.అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు ప్రభుత్వ గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో సరైన ప్లే గ్రౌండ్ లేక ఇరుకు గదుల్లో విద్యార్థుల అవస్థలు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాక పెండింగ్ లో 700 కోట్ల రూపాయలు ఉండగా పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు ఖాళీగా ఉన్నా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో శిథిల వ్యవస్థలో ఉన్నాయని కొత్త భవనాలు నిర్మించాలని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు , ప్రభుత్వ బీడీ కాలేజ్. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ , ప్రభుత్వ ఐటిఐ కాలేజీ , నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు. సాయికుమార్.వరుణ్. అజయ్. రాకేష్. కిరణ్. మహేష్. రాజు. తదితరులు పాల్గొన్నారు...

# కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి ఘన నివాళులు

**-ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇన్నాల చైతన్య మహేందర్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ కార్యాలయములో కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతి సందర్భంగా చైర్మన్ ఇన్నాల చైతన్య మహేందర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సమాజాన్ని చికట్లో నుండి వెలుగులోకి తెచ్చే ఉపాధ్యాయులను సన్మానించడం నాకు నిజంగా అదృష్టంగా ఉందన్నారు. కరిగే కొవ్వత్తులాగా ఉపాధ్యాయిలు తమ విజ్ఞానాన్ని పంచి సమాజానికి వెలుగులు అందిస్తున్నారని .నేటి విధ్యా విదానంలో విద్యార్థులకు మీలాంటి ఉపాద్యాయిలు మార్గదర్శనం ఎంతో అవసరమన్నారు. తల్లి తండ్రిల తర్వాత అంతటి గౌరవం సమాజం ఉపాద్యాయులకు ఇచ్చింది. తలరాతలు రాసేది బ్రహ్మ అయితే మా ఒడి రాతలు రాయించి భవిష్యత్ కి బంగారు బాటలు వేసేది ఉపాద్యాయులన్నారు.

# జినుగు బుచ్చి రెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకుల నివాళి...



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి:**
రాయపర్తి మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో రాయపర్తి మండల తాజా మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి తండ్రి జినుగు బుచ్చి రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు హాజరై బుచ్చి రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, టిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు జాజు నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, భాషాబోయిన సుధాకర్,బద్దం వేణు గోపాల్ రెడ్డి, ఐతే రాంచందర్, యాదగిరి రెడ్డి, రాజబాబు,చెందు రాము,సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:**
రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ పల్లి పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగళ నర్సయ్య, ముఖ్య నాయకులు చందు రామ్, తోట నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేసిన

**-అలంకాని పేట కాంగ్రెస్ నాయకులు....**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబందించిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసుకునేందుకు స్టేజ్ కూడా కావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే స్టేజి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.అనంతరం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న అల్లం ఖాని పేట గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య ను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్,గుంటుక భద్రయ్య,పొట్టబత్తిని ఏలెందర్,నీలం రవి.మాదాసు సారంగం తదితరులు ఉన్నారు.